
సాక్షి
గుంటూరు
గురువారం । 22 । ఫిబ్రవరి । 2024



సాగర్ నీటిమట్టం
విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 516.90 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.



కనుల పండువగా బ్రహ్మోత్సవాలు
గుంటూరు రూరల్: గోరంట్ల వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు కనులపండువగా జరుగుతున్నాయి. బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఇంటర్ పరీక్షలకు సర్వం సిద్ధం
ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ బుధవారం విద్యార్థులకు హాల్‌టికెట్లు పంపిణీ చేశారు.

న్యూస్‌రీల్

రేపు పర్యావరణ విద్య పరీక్ష

గుంటూరు ఎడ్యుకేషన్ : ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షల్లో భాగంగా ఈనెల 23న జరగనున్న పర్యావరణ విద్య పరీక్షకు జిల్లాలో అన్ని యాజమాన్యాల్లోని జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ప్రథమ సంవత్సర విద్యార్థులు హాజరు కావాలని ఆర్ఐవో జీకే జుబేర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3వ తేదీ వాయిదా పడిన పరీక్షను శుక్రవారం నిర్వహించేందుకు కళాశాలల ప్రిన్సిపాల్స్ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రథమ సంవత్సర విద్యార్థులందరూ తప్పనిసరిగా పరీక్షకు హాజరు కావాలని స్పష్టం చేశారు.

ఏసీబీ వలలో విద్యుత్ ఏఈఈ




చిలకలూరిపేట: లంచం తీసుకుంటూ ఓ విద్యుత్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఏఈఈ) ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంఘటన పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలో బుధవారం జరిగింది. ఏసీబీ అడిషనల్ ఎస్పీ మహేంద్ర మత్తే తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. చిలకలూరిపేట మండలం కమ్మవారిపాలెం గ్రామానికి చెందిన రైతు జి.అనిల్ కుమార్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్, మీటర్ కోసం దరఖాస్తు చేసుకున్నాడు. అవి మంజూరు చేసేందుకు విద్యుత్ కార్యాలయంలో రూరల్ ఏఈఈగా పనిచేస్తున్న ప్రకాశ్‌రావునాయక్ రైతు వద్ద నుంచి రూ. 55వేలు డిమాండ్ చేశాడు. దీంతో అనిల్ కుమార్ ఏసీబీ అధికారులను సంప్రదించటంతో పథకం ప్రకారం లంచం ఇస్తున్న సమయంలో పట్టుకున్నారు. ఏసీబీ డీఎస్పీలు సత్యానంద్, ప్రతాప్‌కుమార్, పలువురు సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

చలో సెక్రటేరియట్ ముట్టడికి అనుమతుల్లేవు

నగరంపాలెం: ఈనెల 22న కాంగ్రెస్ పార్టీ, ఇతరత్రా అనుబంధ సంఘాలు తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడికి ఎటువంటి అనుమతుల్లేవని జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ పార్టీ, ఆయా సంఘాల నేతలు అనుమతి కోసం దరఖాస్తు చేయలేదని, ఎటువంటి అనుమతి కూడా మంజూరు చేయలేదని స్పష్టం చేశారు. తుళ్లూరు సబ్ డివిజన్‌లో అసెంబ్లీ, హైకోర్టు, ప్రధాన ప్రభుత్వ శాఖల ఉన్నాయని, 30 పోలీస్ చట్టం, సెక్షన్ 144 అమల్లో ఉందని తెలిపారు. తద్వారా ఏవిధమైన ఆందోళనలు నిర్వహించేందుకు, భారీగా జన సమీకరణ చేయడం, ఉండడం నిషేధమని పేర్కొన్నారు. ఈ తరహా కార్యక్రమాలను ఆసరా చేసుకుని అసాంఘిక శక్తులు శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశాలు ఉన్నాయని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ దృష్ట్యా అనుమతుల్లేవని, ఎవరైనా పోలీస్ ఆదేశాలను విస్మరించి ముట్టడికి హాజరైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు.

యార్డుకు 1,39,400 బస్తాల మిర్చి



కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు మార్కెట్ యార్డుకు బుధవారం 1,39,400 మిర్చి బస్తాలు రాగా, గత నిల్వలతో కలిపి ఈ–నామ్ విధానం ద్వారా 1,35,644 బస్తాలు అమ్మకాలు జరిగాయి. నాన్ ఏసీ కామన్ రకం 334, నంబర్–5, 273, 341, 4884, సూపర్–10 రకాల మిర్చి సగటు ధర రూ.9,000 నుంచి రూ. 20,700 వరకు పలికింది. నాన్ ఏసీ ప్రత్యేక రకం తేజ, బాడిగ, దేవనూరు డీలక్స్ రకాల మిర్చి సగటు ధర రూ.8,000 నుంచి 21,000 వరకు లభించింది. తాలు రకం మిర్చికి రూ.5,000 నుంచి రూ.12,000 వరకు ధర పలికింది. అమ్మకాలు ముగిసే సమయానికి యార్డులో ఇంకా 1,09,411 బస్తాల మిర్చి నిల్వ ఉన్నట్లు యార్డు ఇన్‌చార్జి కార్యదర్శి కాకుమాను శ్రీనివాసరావు తెలిపారు.

నిమ్మకాయల ధరలు



తెనాలిటౌన్: గుంటూరు జిల్లా తెనాలి మార్కెట్ యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.6500, గరిష్ట ధర రూ.8000, మోడల్ ధర రూ.7100 వరకు పలికింది.

పాఠం తేటతెల్లం

ప్రభుత్వ పాఠశాలల్లో స్విఫ్ట్‌చాట్‌తో బోధన

- ఆధునిక విద్యాబోధనలో అంతర్భాగంగా నూతన యాప్
- ఉపాధ్యాయులకు సహాయకారిగా అమల్లోకి తెచ్చిన పాఠశాల విద్యాశాఖ
- తొలిదశలో ప్రభుత్వ, జడ్పీ, మున్సిపల్ స్కూళ్లలో అమలు
- యాప్ డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అధికారుల ఆదేశాలు



ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో ఐఎఫ్‌పీ ద్వారా బోధన చేస్తున్న ఉపాధ్యాయురాలు

గుంటూరు ఎడ్యుకేషన్: బ్లాక్‌బోర్డు స్థానంలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ (ఐఎఫ్‌పీ)లను పాఠశాలల్లో ఏర్పాటు చేసి, ఆధునిక విద్యాబోధనను అమల్లోకి తెచ్చిన ప్రభుత్వం విద్యాబోధనలో ఉపాధ్యాయులకు సహాయకారిగా ఉండేందుకు మరో అడుగు ముందుకేసింది. ఉపాధ్యాయులు తమ చేతిలోని స్మార్ట్‌ఫోన్ ద్వారా ఎటువంటి ప్రశ్నకైనా సమాధానాన్ని కనుగొనే నూతన విధానంలో తాజాగా స్విఫ్ట్‌చాట్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫాంపై పనిచేసే విధంగా దీనిని రూపొందించారు.

స్విఫ్ట్‌చాట్ ప్రత్యేకతలు ఇవే...

ఒకటో తరగతి నుంచి 10వ తరగతి వరకు అన్ని సబ్జెక్టులు, భాషలకు సంబంధించిన పాఠ్యాంశాలను మొబైల్ యాప్‌లో పొందుపర్చారు. స్మార్ట్‌ఫోన్‌లో స్విఫ్ట్‌చాట్ యాప్‌ను కలిగి ఉన్న ఉపాధ్యాయులు తరగతిలో పాఠ్యాంశాల ను బోధిస్తున్న సమయంలో విద్యార్థులు లేవనెత్తే సందేహాలకు స్విఫ్ట్‌చాట్ యాప్ లో సెర్చ్ చేసి తక్షణమే సమాధానాన్ని చెప్పే వీలుంది. అదేవిధంగా 6వ తరగతి లో సైన్స్ బోధిస్తున్న సమయంలో విద్యార్థి అడిగే సందేహానికి సమాచారంతో పాటు వీడియోల ద్వారా ప్రత్యక్షంగా చూపి, వివరించేందుకు వీలుంటుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఐఎఫ్‌పీలతో పాటు 8వ, 9వ తరగతుల విద్యార్థుల చేతుల్లో ఉన్న ట్యాబ్‌లలో ఉన్న స్విఫ్ట్‌చాట్ ద్వారా ఉపాధ్యాయులు విద్యాబోధన చేసే వీలుంది. వీటితో పాటు అదనంగా మొబైల్‌యాప్ ద్వారా ప్రతి ఉపాధ్యాయుడు పూర్తిస్థాయిలో వినియోగించుకునే అవకాశాన్ని కల్పించారు.



స్విఫ్ట్‌చాట్ యాప్

డౌన్‌లోడ్, ఇన్‌స్టాలేషన్ ఇలా..

- స్విఫ్ట్‌చాట్ యాప్‌ను ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులకు తొలిదశలో అమల్లోకి తెచ్చింది.
- యాప్ డౌన్‌లోడ్‌కు సంబంధించిన లింక్‌తో పాటు ఇన్‌స్టాలేషన్ ప్రక్రియ సమాచారాన్ని విద్యాశాఖ ఐటీ సెల్ డీఈఓ కార్యాలయంతో పాటు ఎంఈఓ కార్యాలయాలకు పంపింది.
- విద్యాశాఖ పంపిన లింక్ ద్వారా ఉపాధ్యాయులు స్విఫ్ట్‌చాట్ యాప్‌ను విధిగా డౌన్‌లోడ్ చేసుకుని, ఇన్‌స్టాల్ చేసుకుని, ఏపీ టీచర్ బోట్‌ను సెలక్ట్ చేసుకుని క్లిక్ చేయాలి. లాంగ్వేజ్‌ను ఎంపిక చేసుకుని తమ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ ఎంటర్ చేసి, విద్యాశాఖ పంపించే ఓటీపీని నమోదు చేయాలి. ఈ విధంగా ఎంటర్ చేయగానే హాయ్ అనే మెసేజ్ ప్రత్యక్షమవుతుంది.
- స్క్రీన్‌పై కనిపించే నెక్ట్స్ అనే విండోపై క్లిక్ చేసి, యూడైజ్ కోడ్ సబ్మిట్ చేయాలి. స్కూల్‌కోడ్ సరైనదీ, లేనిదీ నిర్ధారించుకుని కన్ఫర్మేషన్ చేయాలి. తదుపరి ఉపాధ్యాయులు తమ సీఎఫ్ఎంఎస్ ఐడీని ఎంటర్ చేసి, అప్‌డేట్ టీచర్ డీటైల్స్, డౌన్‌లోడ్ రిపోర్ట్‌పై క్లిక్ చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ పూర్తవుతుంది.



విధిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి..

ప్రభుత్వ, జెడ్పీ, మండల పరిషత్, మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ స్విఫ్ట్‌చాట్ యాప్‌ను విధిగా డౌన్‌లోడ్ చేసుకుని, రిజిస్టర్ చేసుకోవాలి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు యాప్ ఇన్‌స్టాల్ చేసుకోవాలి.

– బి.లింగేశ్వరరెడ్డి, పాఠశాల విద్య గుంటూరు జోన్ ఆర్జేడీ

గవర్నర్ పర్యటనకు
పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న కలెక్టర్, జె.నివాస్

మంగళగిరి: మంగళగిరిలోని ఎయిమ్స్ ఆసుపత్రిని ఈనెల 25వ తేదీన జాతికి అంకితమిచ్చే కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ విచ్చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం ఆయన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ జె.నివాస్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీతో కలసి నగరంలోని ఎయిమ్స్ ఆసుపత్రి ఆవరణలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ విధానంలో మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రిని జాతికి అంకితం చేయనున్నారని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో పాటు పలువురు మంత్రులు, ప్రముఖులు హాజరుకానున్న నేపథ్యంలో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. డీఆర్‌ఓ పీడీ హరిహరనాథ్, సోషల్ వెల్ఫేర్ డీడీ మధుసూధనరావు, డీఎంహెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, నగరపాలక సంస్థ కమిషనర్ నిర్మల్‌కుమార్‌లతో పాటు పలువురు ఎయిమ్స్ అధికారులు పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తులు పరిష్కరించాలి..

గుంటూరు వెస్ట్: ఓటు హక్కు కోసం, క్లెయిమ్స్, అభ్యంతరాలకు సంబంధించి వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజాప్రతినిధుల, అధికారుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్హత ఉన్న ప్రతివ్యక్తిని ఓటర్ల జాబితాలో చేర్చేందుకు కావాల్సిన అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తుదిజాబితాను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. వివిధ రాజకీయ పార్టీలు ఇచ్చిన సలహాలు, సూచనలు పరిగణలోనికి తీసుకోవాలన్నారు.

ఇళ్ల రిజిస్ట్రేషన్‌లో నిర్లక్ష్యం వీడాలి

గుంటూరు వెస్ట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నవరత్నాల్లో భాగంగా పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరం నుంచి అధికారులతో వర్చువల్ విధానంలో కలెక్టర్ మాట్లాడుతూ కొందరు సచివాలయ సిబ్బంది ఇళ్ల రిజిస్ట్రేషన్లపై నిర్లిప్తంగా వ్యవహరిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అటువంటి వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నగరపాలక సంస్థ పరిధిలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ మందకొడిగా సాగుతోందన్నారు. లోపాలను సరిచేసుకుని ముందుకు వెళ్లాలన్నారు. తెనాలి, పొన్నూరు మున్సిపాలిటీల్లో వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న స్థలాల హద్దుల మ్యాపింగ్, సర్వే, టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి చేయాలన్నారు. ఈ నెల 23న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రిజిస్ట్రేషన్ పట్టాలు పంపిణీ చేయనున్నారన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రక్రియ గురువారం లోపు పూర్తి చేయాలన్నారు.

సొంత ఊళ్లోనే ఇంటర్ విద్య

- జూనియర్ కాలేజీలుగా హైస్కూళ్లు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో 29 ఉన్నత పాఠశాలలు అప్‌గ్రేడ్
- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు
- కో–ఎడ్యుకేషన్ తరహాలో బాల, బాలికలకు ప్రవేశం

గుంటూరు ఎడ్యుకేషన్: ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులు ఇంటర్మీడియెట్ విద్యను సొంతూర్లలోనే చదువుకోవచ్చు. నాణ్యమైన ఉచిత విద్యను గ్రామీణ ప్రాంతాలకు చేర్చిన ప్రభుత్వం పాఠశాల విద్య పూర్తిచేసుకున్న విద్యార్థులు ఇంటర్మీడియెట్ విద్య కోసం పట్టణ ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ఊళ్లోనే చదువుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 210 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటిలో ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలో 29 పాఠశాలలు ఉన్నాయి. జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేసిన పాఠశాలల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి కో–ఎడ్యుకేషన్ తరహాలో టెన్త్ పూర్తి చేసిన విద్యార్థులకు ఇంటర్మీడియెట్‌లో విద్యార్థులకు ప్రవేశాలు కల్పించనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు లేని మండలాల్లో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయడంలో భాగంగా హైస్కూళ్లను అప్‌గ్రేడ్ చేసిన ప్రభుత్వం విద్యాబోధనకు పీజీటీ అర్హతలు గల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులను నియమించనున్నారు. ఆయా కళాశాలల్లో జూన్ ఒకటి నుంచి తరగతులు ప్రారంభించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోంది.

అప్‌గ్రేడ్ అయిన హైస్కూళ్లు ఇవి..

గుంటూరు జిల్లాలో రేవేంద్రపాడు, ఎస్‌కేబీఎం నగరపాలకసంస్థ ఉన్నత పాఠశాల (గుంటూరు), కాకుమాను, కొల్లిపర, చినకాకాని, నంబూరు, పెదనందిపాడు, నుదురుపాడు, నిడుబ్రోలు, గొట్టిపాడు, రావెల, సంగంజాగర్లమూడి, తుళ్లూరు, వట్టిచెరుకూరు.

- పల్నాడు జిల్లాలో మండెపూడి, చిలకలూరిపేట, ఉన్నవ, మాచవరం, మాదల, శంకరభారతీపురం, పెదకూరపాడు, గణపవరం (రాజుపాలెం), వేల్పూరు (శావల్యాపురం).
- బాపట్ల జిల్లాలో మోపర్రు, ఐలవరం, పేరాల, దోనేపూడి, అలపర్రు, మోదుకూరు.

శింగరకొండలో వైవీ సుబ్బారెడ్డి ప్రత్యేక పూజలు



శింగరకొండలో పూజలు నిర్వహిస్తున్న వైవీ సుబ్బారెడ్డి, పక్కన పానెం చిన హనిమిరెడ్డి

అద్దంకి రూరల్: రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన అనంతరం వైవీ సుబ్బారెడ్డి బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలత దేవస్థానం ఏసీ సుభద్ర ఆయనను దుశ్శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ధ్వజస్తంభం వద్ద పూజలు నిర్వహించి అనంతరం ప్రసన్నాంజనేయస్వామి సన్నిధిలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పండితులు, దేవస్థాన అర్చకులు వైవీ సుబ్బారెడ్డిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త పానెం హనిమిరెడ్డి, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వైవీ భద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు వెంకారెడ్డి పాల్గొన్నారు.


జీర్ణకోశ వ్యాధులతో జరభద్రం

గుంటూరు బ్రాడీపేటకు చెందిన 12 ఏళ్ల సాయిశ్రీనివాస్‌కు అనారోగ్యంగా ఉండటంతో తల్లిదండ్రులు 10 రోజుల క్రితం గుంటూరు జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు పరీక్షలు చేసి జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, పచ్చ కామెర్లతో బాధపడుతున్నట్లు నిర్ధారించి వైరల్ 'హెపటైటిస్ ఏ' వ్యాధి బారిన పడినట్లు గుర్తించారు. బాలుడు కొద్ది రోజుల క్రితం స్థానికంగా రోడ్డుపై ఉన్న బండి వద్ద పానీపూరీలు తిని, కలుషితమైన నీరు తాగటం వల్ల హెపటైటిస్ సోకినట్లు జీజీహెచ్ వైద్యులు నిర్ధారించారు.

మేడికొండూరుకు చెందిన ఏడేళ్ల శ్యామ్‌కుమార్‌కు వాంతులు, విరేచనాలు, కామెర్లు సోకడంతో ఐదు రోజుల క్రితం తల్లిదండ్రులు గుంటూరు జీజీహెచ్‌కు చికిత్స కోసం తీసుకొచ్చారు. గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు పరీక్షలు చేసి 'హెపటైటిస్ ఏ' సోకినట్లుగా నిర్ధారించారు. ఇదే సమస్య ఇంట్లో ఒకరికి పది రోజుల క్రితం వచ్చి తగ్గిన తర్వాత, ఇతనికి సోకినట్లు వైద్యులు గుర్తించారు.

పెరుగుతున్న హెపటైటిస్ వ్యాధి కేసులు

- గుంటూరు జీజీహెచ్‌కు వారానికి 20 మంది బాధితులు
- కలుషిత నీరు, ఆహారమే వ్యాధికి కారణాలు
- ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్యులు



హెపటైటిస్ పోస్టర్లు

గుంటూరు మెడికల్: హెపటైటిస్ ఏ, హెపటైటిస్ కేసులు ఈ మధ్య కాలంలో బాగా విపరీతంగా నమోదవుతున్నాయని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు వెల్లడించారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఈ వైరస్ బారిన పడడంపై వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గుంటూరు జీజీహెచ్‌కు వారానికి 20 మంది బాధితులు చికిత్స కోసం వస్తున్నారు. జిల్లాలో 14 మంది గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టులు ఉండగా, ఒక్కొక్కరు వారంలో ఇద్దరు బాధితులకు చికిత్స అందిస్తున్నారు. కలుషిత నీరు, ఆహారం ద్వారా సోకుతున్న హెపటైటిస్‌పై అప్రమత్తంగా ఉండి సకాలంలో చికిత్స తీసుకోని పక్షంలో తీవ్రత పెరిగే ప్రమాదం ఉందని, వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

లక్షణాలు..

ఇటీవల కాలంలో నమోదవుతున్న హెపటైటిస్ ఏ, హెపటైటిస్ బాధితుల్లో ఎక్కువగా కడుపులో నొప్పి, నీళ్ల విరేచనాలు, వాంతులు, కళ్లు పచ్చగా అవడం, కామెర్లు, నీరసం, ఇతర సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు. మొదట జ్వరం వచ్చి రెండు రోజులపాటు జ్వరం బాధపెట్టిన పిదప తగ్గిపోయి పైన పేర్కొన్న లక్షణాలు బాధితుల్లో కనిపిస్తున్నాయి. లివర్ పరీక్ష చేస్తే విపరీతంగా వాచిపోయి ఉంటుంది. పసరుతిత్తిలో కూడా వాపు కనిపిస్తుంది. లిపిడ్ ప్రొఫైల్ పరీక్ష (ఎల్ఎఫ్‌టీ, అల్ట్రాసౌండ్ అబ్డామిన్ స్కానింగ్) పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేస్తున్నారు.

కారణాలు...

కలుషిత నీరు ఎక్కువగా తాగేవారిలో, హోటల్స్, బయట రోడ్లపై విక్రయించే ఆహారాలు ఎక్కువగా తినేవారిలో హెపటైటిస్ లక్షణాలు కనిపిస్తున్నాయి. నిల్వ ఉన్న పచ్చళ్లు తినడం, బేకరీ ఐటమ్స్ ఎక్కువగా తినేవారిలో కూడా వ్యాధి లక్షణాలు కనిపిస్తున్నాయి. ఇంట్లో ఎవరికైనా వ్యాధి వచ్చి తగ్గితే వారి నుంచి ఇతర కుటుంబ సభ్యులకు సోకుతోంది. చిన్న పిల్లలు, టీనేజ్‌వారిలో ఎక్కువగా వ్యాధి కనిపిస్తున్నట్లు వైద్య నిపుణులు వెల్లడించారు. పెద్దవారిలో కూడా కేసులు నమోదవుతున్నట్లు తెలిపారు.

రూ.10వేలు ఖరీదైన మందులు ప్రతినెలా ఉచితంగా..

గుంటూరు జీజీహెచ్ గ్యాస్ట్రోఎంట్రాలజీ వైద్య విభాగంలో హెపటైటిస్ బాధితులకు ప్రత్యేకంగా వైద్యసేవలు అందిస్తున్నారు. ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు చేసి మందులు కూడా ఉచితంగా అందిస్తున్నారు. హెపటైటిస్– బి నివారణకు నెలకు రెండువేల ఖరీదు చేసే మందులు, హెపటైటిస్– సి నివారణకు నెలకు రూ.10వేలు ఖరీదు చేసే మందులు సైతం ఉచితంగా అందిస్తున్నారు.

పరిశుభ్రమైన నీరు తాగాలి



వ్యాధి బాధితులను తప్పనిసరిగా నాలుగు వారాల పాటు ప్రత్యేక ఐసోలేటెడ్ గదిలో ఉంచి చికిత్స అందించాలి. లేనిపక్షంలో వారి నుంచి ఇంట్లోని ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. బాధితుల దుస్తులు ప్రత్యేకంగా శుభ్రపరిచి, విడిగా భద్రపరచాలి. వ్యాధి బాధితుల నుంచి ద్రవాలు ఇతరులకు అంటకుండా జాగ్రత్త పడాలి. వంద మందిలో 95శాతం మంది త్వరితగతిన వారంతట వారే కోలుకుంటారు. వైద్యులను సంప్రదించకుండా ఆకుపసర్లు మింగడం, నాటు మందులు తీసుకోవడం ద్వారా జబ్బు తీవ్రత పెరిగి లివర్ దెబ్బతినే ప్రమాదం ఉంది. అర్హత ఉన్న వైద్యుల వద్దే బాధితులు చికిత్స పొందాలి. వేడి వేడి భోజనం తినాలి. పరిశుభ్రమైన నీటిని తాగాలి.

– డాక్టర్ షేక్ నాగూర్‌బాషా, గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, గుంటూరు జీజీహెచ్

దేశాభివృద్ధికి భాషా, సంస్కృతులు దోహదం

ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్

ఏఎన్‌యూ: దేశాభివృద్ధికి భాషా, సంస్కృతులు దోహదం చేస్తాయని ఏఎన్‌యూ వీసీ ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. ఏపీ తెలుగు, సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో బుధవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో నిర్వహించిన అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యతని పిలుపునిచ్చారు. భాష ఎంతో విలువైనదని, సమాజంలో మానవీయ విలువల్ని భాషా, సంస్కృతులతో పెంపొందించవచ్చని తెలిపారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ తెలుగు, సంస్కృత భాషలు ఎంతో గొప్పవని, వాటికి మరణం లేదన్నారు. భవిష్యత్ తరాలు భాషా, సంస్కృతుల్ని అధ్యయనం చేసి వాటి పురోభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. తెలుగు, సంస్కృత భాష అకాడమీ చైర్‌పర్సన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు, సంస్కృత భాషల అభివృద్ధికి సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు. భాషల అభివృద్ధి పరంపరను కొనసాగించే క్రమంలో పండితులు, అధ్యాపకుల్ని సన్మానించడం అకాడమీ బాధ్యతగా భావిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో అకాడమీ సంచాలకులు వి. రామకృష్ణ , విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి. వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, అధ్యాపకులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం భాషా పండితులకు సన్మానం చేశారు.

సన్మాన గ్రహీతలు వీరే.. .

డాక్టర్ పెరుగు రామకృష్ణ, పింగళి వెంకటకృష్ణారావు, డాక్టర్ జంధ్యాల పరదేశి బాబు, పి. వెంకటేశ్వరరావు, బి. రవి, గీతానంద సుబ్బారావు, పొక్కులూరి పుష్పాల సూర్యకుమారి, కానుకొల్లు బాలకృష్ణ, వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి, ఏమినేని వెంకటరమణ, డీఎస్పీ ప్రసాదబాబు, మేకల కోటేశ్వరరావు, కందుకూరి వెంకట సత్య బ్రహ్మాచార్య, అన్నవరపు బ్రహ్మయ్య, సునీత లకంరాజు, నాగరాజు, దండిభట్ల దత్తాత్రేయ శర్మ, డాక్టర్ అంకం దుర్గాసుందరి ఉన్నారు.



సన్మాన గ్రహీతలతో ఏఎన్‌యూ వీసీ రాజశేఖర్, ఏపీ తెలుగు అకాడమీ చైర్‌పర్సన్ లక్ష్మీపార్వతి, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు

క్లుప్తంగా

క్రీడల్లో గెలుపోటములు సహజమే

జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు



సత్తెనపల్లి: ఆటలలోనూ... రాజకీయాలలోనూ... గెలుపోటములు సహజమని, వాటిని సమానంగా స్వీకరించాలని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని వృంద మహిళా జూనియర్ కళాశాల ప్రాంగణంలో 33వ ఆంధ్ర రాష్ట్ర సబ్ జూనియర్స్ అంతర్ జిల్లా స్థాయి బాల, బాలికల కబడ్డీ పోటీలు బుధవారం ప్రారంభించారు. పోటీలకు కళాశాల డైరెక్టర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అనూష అధ్యక్షత వహించారు. మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ గెలుపునకు పొంగిపోకుండా, ఓటమికి కుంగిపోకుండా ఆత్మస్థైర్యంతో క్రీడాకారులు ముందుకు వెళ్లాలని సూచించారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పాల్గొన్న 26 బాల, బాలికల కబడ్డీ జట్లను చూసి సత్తెనపల్లి కళకళలాడుతోందన్నారు. చాలా కళాశాలల్లో క్రీడా మైదానాలు లేక ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. ఉన్నవారు కూడా క్రీడలను ప్రోత్సహించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాల యాజమాన్యం అన్ని వసతులు ఏర్పాటు చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కబడ్డీ అసోసియేషన్ నేతృత్వంలో గుంటూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్, వృంద మహిళా జూనియర్ కళాశాల, ప్రగతి జూనియర్, డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో అంతర్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు విశేష స్పందన లభించిందని పేర్కొన్నారు. త్వరలో బిహార్‌లో నిర్వహించనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిథ్యం వహించనున్న బాల, బాలికల జట్లను ఇక్కడ ఎంపిక చేస్తారన్నారు. మాజీ మంత్రి, నరసరావుపేట పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ పి.అనిల్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ యువకులు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలని స్వామి వివేకానంద పేర్కొన్నారని వివరించారు. క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలన్నారు. ఆటలు ఆడితే మానసిక ఒత్తిడి తగ్గుతుందని చెప్పారు. అపజయాలకు మరో అవకాశం ఉంటుందన్నారు. ఐపీఎల్ కబడ్డీ లీగ్ ఎంతో ప్రాచుర్యం పొందిందని వివరించారు. తొలుత క్రీడా జ్యోతి వెలిగించారు. ఎమ్మెల్సీ ఏసురత్నం, గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ, కళాశాల డైరెక్టర్ అనూష మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీ కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్, జాతీయ స్థాయి అథ్లెటిక్ క్రీడాకారుడు సీహెచ్ ఈశ్వరరెడ్డి, రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ క్రీడాకారిణి ఎం.జ్యోతి, ఇండియా సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడు రాంబాబులను శాలువాలతో సత్కరించారు. తొలుత క్రీడాకారులతో వృంద మహిళా జూనియర్ కళాశాల నుంచి గడియా స్తంభం వరకు ప్రదర్శన నిర్వహించారు. బాలురు గుంటూరు–వైజాగ్, బాలికలు గుంటూరు–అనంతపురం జట్లు తలపడ్డాయి. మరో రెండు రోజులు పాటు పట్టణంలో కబడ్డీ పోటీలు జరగనున్నాయి.

నంబూరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం

రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎంపీ అయోధ్య రామిరెడ్డి, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య

పెదకాకాని: గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా నంబూరు గ్రామానికి నిధులు మంజూరు చేసి అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరుగుతుందని రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి అన్నారు. మండలంలోని నంబూరు గ్రామ ఊరచెరువు కాలువపై గ్రామ ప్రజల అవసరాల కోసం రూ.65 లక్షల ఎంపీ నిధులతో నిర్మించే వంతెనకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ రాష్ట్రాన్ని దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహర్నిశలు శ్రమిస్తున్నారు. చదువు, సంపూర్ణ ఆరోగ్యం ద్వారానే కుటుంబం, సమాజం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని భావించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయా రంగాలలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకు రావడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళల ప్రాధాన్యత గుర్తించి సంక్షేమ పథకాల నగదు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరుగుతోందన్నారు.

పొన్నూరు నియోజకవర్గంలో నంబూరు గ్రామానికి ఒక ప్రత్యేక విశిష్టత ఉందనీ, అందుకే ఈ గ్రామాన్ని అన్ని విధాలా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, సంపూర్ణ పారిశుద్ధ్యం, ప్రభుత్వ భవనాలను కొత్తతరంగా తీర్చిదిద్దడం, రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ విలేజ్‌గా నంబూరిని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ నంబూరు గ్రామంలో సుమారు 7 కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గోళ్ళ జ్యోతి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు గుజ్జుల సుమతి, ఎంఎస్ఎంఈ డైరెక్టర్ భీమవరపు విజయలక్ష్మి, ఉప సర్పంచి వుయ్యూరు భవాని, నాయకులు వుయ్యూరు సతీష్ రెడ్డి, మందాళ శివారెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ అబ్దుల్ లతీఫ్, గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు కృష్ణారెడ్డి, సయ్యద్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

రహదారి భద్రత నిబంధనలు పాటించాలి

సత్రశాల(రెంటచింతల): ప్రతి వాహనదారుడు భద్రత నిబంధనలు కచ్చితంగా పాటించాలని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ ఎంఎస్ఎన్ రాజు కోరారు. స్థానిక పరాశక్తి సిమెంట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆవరణలో 35వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. ఆయన కార్మికులతో భద్రతా జెండాను ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేయించారు. వాహనదారులు క్రమశిక్షణతో సీటుబెల్టు, హెల్మెంట్ ధరించడం ప్రతి ఒక్కరి విధిగా భావించాలని సూచించారు. డ్రైవింగ్ వ్యక్తిగత అనుభవంగా కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారంతా చట్టపరంగా మోటార్ వాహనాల లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. మద్యం తాగి, అతివేగంగా, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపరాదన్నారు. ప్రతి వాహనదారుడు సిగ్నల్స్, సూచనలను పాటించి ఇతర వాహనదారులకు ఇబ్బంది కలగకుండా వాహనాలను నడపాలని కోరారు. అనంతరం కార్మికులతో కలిసి ఫ్యాక్టరీ ఆవరణలో రహదారి భద్రతా వారోత్సవాల ర్యాలీ నిర్వహించారు.

సీఎంఏ ఫైనల్, ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ ప్రభంజనం



విద్యార్థులతో అన్నా నందకిషోర్

గుంటూరు ఎడ్యుకేషన్: ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) బుధవారం ప్రకటించిన సీఎంఏ ఫైనల్, ఇంటర్ ఫలితాల్లో శ్రీమేధ విద్యార్థులు అఖిల భారతస్థాయి టాప్ ర్యాంకులతో పాటు అత్యధిక ఉత్తీర్ణతతో ప్రభంజనం సృష్టించారని సంస్థ చైర్మన్ అన్నా నందకిషోర్ తెలిపారు. కొత్తపేటలోని శ్రీమేధ కార్యాలయంలో జరిగిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో నందకిషోర్ మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా సీఏ, సీఎంఏ కోర్సుల్లో 400కు పైగా అఖిల భారతస్థాయి ర్యాంకులు సాధించామని చెప్పారు. సీఎంఏ ఫైనల్ విభాగంలో పి.లోకేష్ అఖిల భారతస్థాయిలో 4వ ర్యాంకు, చందా పవన్ కుమార్ 17వ ర్యాంకు, ఎ.పవన్ కల్యాణ్ 31వ ర్యాంకు, డి. శ్రీహరి రెడ్డి 47వ ర్యాంకుతో పాటు సీఎంఏ ఇంటర్‌లో బొల్లా పల్లవి 27వ ర్యాంకు సాధించినట్లు వివరించారు. ఇంటర్మీడియెట్ నుంచి సీఏ, సీఎంఏ కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులే క్రమశిక్షణతో కూడిన శిక్షణ అందించడం ద్వారా తమ విద్యార్థులు అఖిల భారతస్థాయిలో టాప్ ర్యాంకులు సాధించారని తెలిపారు. ఈ ఘనత సాధించడంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది సహకారం ఎంతో ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను నంద కిషోర్, సంస్థ డైరెక్టర్ అన్నా శ్రీలక్ష్మి అభినందించారు.

శర్వాణికి నాల్గవ ర్యాంకు



తెనాలి: సర్టిఫైడ్ మేనేజ్‌మెంట్ ఎకౌంట్స్ (సీఎంఏ) పరీక్షల్లో తెనాలి తేజం మెరిసింది. ది ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా గత డిసెంబరులో నిర్వహించిన ఫైనల్ పరీక్షల ఫలితాలను బుధవారం ప్రకటించింది. పట్టణానికి చెందిన యిమ్మడి శర్వాణి జాతీయస్థాయిలో 4వ ర్యాంకును సాధించింది. శర్వాణి తండ్రి యిమ్మడి గురునాథం విశ్రాంత బ్యాంక్ మేనేజర్. తల్లి నాగదుర్గ గృహిణి. ఇంటర్ వరకు తెనాలిలోనే చదువుకున్న శర్వాణి సీఎంఏ చేయాలని నిర్ణయించుకున్నారు. ఇంటర్ కాగానే స్థానిక చార్టర్డ్ అకౌంటెంట్ రావూరి సుబ్బారావు దగ్గర 2016–19లో ఆర్టికల్స్ పూర్తిచేశారు. 2022 మే నెలలో సీఏ ఫైనల్‌లో సెకండ్ గ్రూప్‌ను పూర్తి చేయగలిగింది. సీఎంఏకు సొంతంగానే ప్రిపేరయినట్టు శర్వాణి చెప్పారు. టైమ్‌టేబుల్‌ను నిర్ణయించుకుని రోజుకు కొన్ని గంటలపాటు చదువుకున్నట్టు తెలిపారు. బృందావన్ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ సంస్థ రివిజన్ పాఠాలను ఆన్‌లైన్‌లోనూ వింటూ ఇంటివద్దనే సాధన చేసినట్టు తెలిపారు. అనుకున్నట్టుగానే జాతీయ ర్యాంకు సాధించటం సంతోషంగా ఉందన్నారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ సంస్థల్లో ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్నానని తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతోనే ఈ స్థాయికి చేరగలిగానని చెప్పారు.

పెంచిన కొడుకే కాల యముడయ్యాడు

పాలు పోసి పెంచినా.. కాలనాగు చివరకు కాటు వేయక మానదు అన్నట్లుగా అన్న కొడుకని చేరదీసి, అల్లారుముద్దుగా పెంచితే.. చివరకు పెంచిన కొడుకే ఆ వృద్ధుడి పాలిట కాలయముడై ప్రాణం తీశాడు. పట్టపగలు నడిరోడ్డుపై వృద్ధుడనే కనికరం.. పెంచిన తండ్రి అనే మమకారం కూడా లేకుండా కొబ్బరి బొండాల కత్తితో నరికి చంపిన ఘటన పిడుగురాళ్లలో కలకలం రేపింది.

- తండ్రిని కత్తితో నరికి చంపిన కుమారుడు
- ఆస్తి వివాదాలే కారణమంటున్న స్థానికులు
- నిందితుడు పాత నేరస్తుడిగా గుర్తింపు
- సినీఫక్కీలో పట్టపగలే నడిరోడ్డులో దారుణ హత్య
- హంతకుడిని వెంటాడి పోలీసులకు పట్టించిన యువకులు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న గురజాల డీఎస్పీ పల్లపు రాజు, పట్టణ సీఐ పీవీ ఆంజనేయులు

పిడుగురాళ్ల: వృద్ధాప్యంలో అండగా ఆసరాగా ఉంటారనుకుని తనకు పిల్లలు లేని కారణంగా తన సొంత అన్న బిడ్డలను పెంచుకున్నాడు. అందులో రెండో కుమారుడు ఆస్తి కోసం కొబ్బరి బొండాలు నరికే కత్తితో అతి కిరాతకంగా సినీ ఫక్కీలో నరికి చంపాడు. అడ్డు వచ్చే ప్రయత్నం చేసిన పెంపుడు తల్లి, మృతుడి భార్యను సైతం కత్తితో నరకడంతో తీవ్రగాయాలై ప్రైవేటు హాస్పటల్లో చికిత్స పొందుతుంది. గురజాల డీఎస్పీ పల్లపు రాజు తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని గాంధీనగర్‌లో నివాసం ఉండే ముచ్చు యోహాన్(70) ఇరిగేషన్ డిపార్టుమెంట్‌లో ఉద్యోగం చేసి రిటైర్ అయ్యారు. ఇతనికి సంతానం లేకపోవడంతో అతని అన్న ముచ్చు ఏసుదానం గతంలో మృతి చెండంతో అతని ముగ్గురు కుమారులను యోహాన్ చేరదీసి చూసుకుంటున్నాడు. ఈ క్రమంలో పెద్ద కుమారుడు మైకెల్ బాబు సుమారు 30 సంవత్సరాల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయాడు. నిందితుడైన రెండో కుమారుడైన ముచ్చు అంబేద్కర్ తరచూ దొంగతనాలకు పాల్పడుతూ తెలంగాణ రాష్ట్రంలో అరెస్టు అయి రెండేళ్ల పాటు జైలు శిక్ష అనుభవించి ఇటీవలే జైలు నుంచి పిడుగురాళ్ల పట్టణానికి వచ్చాడు. చిన్న కుమారుడు బాబు పట్టణంలోనే ఎలక్ట్రీషియన్‌గా పనులు చేసుకుంటూ పెంచిన తలిదండ్రులను చూసుకుంటు ఉన్నాడు. ఆస్తిని చిన్న కుమారుడు బాబుకు ఎక్కడ రాస్తాడోనని అనుమానం పెంచుకున్న అంబేద్కర్ పెంచిన తండ్రి యోహాన్‌తో ఆస్తి విషయంలో గొడవలు పడుతుండేవారు. ఈక్రమంలో బుధవారం వాగ్వాదం జరిగి అంబేద్కర్ కొబ్బరి బొండాలు నరికే కత్తితో ఒక్కసారిగా ఇంటి పైఅంతస్తు నుంచి కిందకు వచ్చి యోహాన్‌పై విచక్షణా రహితంగా కత్తితో దాడి చేసి తల, ముఖంపై నరికాడు. దీంతో అక్కడికక్కడే యోహాన్ మృతి చెందాడు. అంతలో అడ్డుకునేందుకు ప్రయత్నించిన యోహాన్ భార్య చిన చిట్టెమ్మపై కూడా కత్తితో దాడికి పాల్పడ్డాడు. అప్పటికే స్థానికులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆమె పొట్ట భాగం, భుజం, మెడపై కత్తిగాయాలు కావడంతో రక్తస్రావంతో కిందపడి కొట్టుకోసాగింది. విషయం తెలుసుకున్న చిన్న కుమారుడు బాబు ఆమెను పట్టణంలోని ఓ ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. ప్రస్తుతం ఆమె పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఇంటి ముందు నడిరోడ్డుపై కత్తితో విచక్షణారహితంగా నరుకుతున్న అంబేద్కర్‌ను కొందరు స్థానిక యువకులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. వారిపైకూడా కత్తి విసరడంతో అదృష్టవశాత్తు వారు తప్పించుకున్నారు. మరికొందరు రాళ్లతో దాడి చేయడంతో కత్తి చేత్తో పట్టుకుని పరుగులు తీశాడు. సినీ ఫక్కీలో హత్య చేసి తప్పించుకునే ప్రయత్నం చేసిన నిందితుడు అంబేద్కర్‌ను స్థానిక యువకులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయక వెంబడించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ సమీపంలోని ప్రైవేట్ స్కూల్ గల్లీలో యువకులు కాపు కాసి పట్టుకునే క్రమంలో నిందితుడు గమనించి తప్పించుకునేందుకు సమీపంలోని ఓ ఇంట్లో చొరబడ్డాడు. ఆ ఇంట్లో ఓ బాలిక ఉండటంతో ఆమెను కూడా చంపుతానని కత్తితో భయపెట్టడంతో బాలిక భయంతో ఇంట్లోనుంచి బయటకు పరుగులు తీసింది. ఇంతలో అక్కడకు చేరుకున్న యువకులు వెంటనే తలుపులు వేసి నిర్బంధించారు. ఈలోగా పట్టణ పోలీసులు చేరుకుని నిందితుడిని పట్టుకున్నారు.

46 క్రిమినల్ కేసుల్లో జైలుశిక్ష

అంబేద్కర్‌కు నేర చరిత్ర ఉన్నట్లు, సుమారు ఇప్పటి వరకు 46 క్రిమినల్ కేసుల్లో జైలు శిక్ష కూడా అనుభవించి వచ్చాడని పోలీసులు తెలిపారు. మృతుడి భార్య చిన చిట్టెమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని గురజాల డీఎస్పీ పల్లపు రాజు తెలిపారు. పట్టణ సీఐ పీవీ ఆంజనేయలు, ఎస్ఐలు అమీర్, పఠాన్ రబ్బానీ ఖాన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియో సిబ్బందికి శిక్షణ

గుంటూరు మెడికల్: మార్చి 3న జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో గల వైద్య ఆరోగ్య సిబ్బందికి మున్సిపల్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్రా విజయలక్ష్మి, జిల్లా వ్యాధి నిరోధక శాఖ అధికారి డాక్టర్ కె.వి.సుబ్బరాజు, స్టేట్ రిసోర్స్ పర్సన్ ఫర్ ట్రైనింగ్స్ సందీప్ పాటిల్, పీటీసీడీఎస్ సీడీ డాక్టర్ అమర్తలూరి శ్రావణ బాబు, డీపీఎంఓ డాక్టర్ చుక్కా రత్నమన్మోహన్‌లు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. మార్చి 3న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమంలో గుంటూరు పట్టణ ప్రాంత పరిధిలో 1,96,482 ఇళ్లు, 0–5పిల్లలు 90,707 మందికి, 284 బూత్‌లలో పోలియో చుక్కలు వేయాల్సి ఉంటుందన్నారు. 27 మంది రూట్ ఆఫీసర్లు, 1150 వ్యాక్సినేటరేట్లు ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో మున్సిల్ పాఠశాల టీచర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొంటారని వెల్లడించారు. గుంటూరు పరిధిలో పట్టణ మురికివాడలు, ఇటుక బట్టీలు, భవన నిర్మాణం జరిగే ప్రాంతాలు, సంచార జాతులు నివసించే ప్రదేశాలు వంటి 66, హైరిస్క్ ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. మార్చి 3న పోలియో కేంద్రాలలో పోలియో చుక్కలు వేయుట, మొబైల్ టీం ద్వారా, బస్టాండు రైల్వే స్టేషన్ పరిధిలోని కూడా పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు. అనంతరం మూడు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి ఐదు సంవత్సరంలో పిల్లలు పోలియో చుక్కలు వేసింది, లేనిది గుర్తించి పోలియో చుక్కలు వేయని పిల్లలకు ఇంటి వద్ద పోలియో చుక్కలు వేయడం జరుగుతోందన్నారు.కార్యక్రమంలో తల్లిదండ్రులు, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని ఐదు సంవత్సరాల పిల్లలందరికీ కూడా తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలన్నారు.

శ్రీ సోమేశ్వర స్వామి వారి దేవస్థానము
బాపట్ల టౌన్, బాపట్ల జిల్లా.

శ్రీ సోమేశ్వరస్వామి వారి గుడి పునఃనిర్మించుట కొరకు e-procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు:
https://tender.apeprocurement.gov.in
వెబ్ సైట్ ను చూడగలరు.

స్థలము: బాపట్ల
తేది: 21-02-2024

[illegible]

ప్రజల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పు

- బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమం వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ



కళ్లజోళ్లు అందుకున్న వారితో అంబటి మురళీకృష్ణ

పెదకాకాని: ప్రజల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులతో పాటు మహిళల, వెనుకబడిన వర్గాల సాధికారతపై దృష్టి పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అని బజరంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల కేంద్రమైన పెదకాకాని గ్రామంలోని రైల్వేగేటు వద్ద బుధవారం సాయంత్రం బజరంగ్ నేత్రజ్యోతి కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.

దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏపీలో సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల నీరాజనాలు అందుకుంటున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చుతూ, ప్రజా పాలన అందిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి స్ఫూర్తితో బజరంగ్ ఫౌండేషన్ ప్రజాసేవలో ముందడుగు వేసినట్టు తెలిపారు.

బజరంగ్ జగన్నామ సంక్షేమ సంగమంలో భాగంగా ఈనెల 11వ తేదీన పెదకాకాని గ్రామంలో నిర్వహించిన బజరంగ్ నేత్రజ్యోతిలో పాల్గొన్న గ్రామస్తులు 612 మందికి వ్యక్తిగత కళ్లజోళ్లు అవసరమని డాక్టర్లు నిర్ధారించడం జరిగిందన్నారు. డాక్టర్ల సూచనల మేరకు వారందరికి కళ్లజోళ్లు అందజేస్తున్నట్లు చెప్పారు. నేత్ర సమస్యలతో బాధపడే వారికి ఊరట కలిగించి వెలుగునిచ్చే కార్యక్రమంగా బజరంగ్ నేత్రజ్యోతి గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా పని చేస్తుందన్నారు. ప్రజలు ఈ జగన్నామ సంక్షేమ సంగమం పేరుతో నిర్వహిస్తున్న వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంబటి మురళీ కృష్ణ కోరారు.

నేడు పెదకాకానిలో కళ్లజోళ్ల పంపిణీ

పెదకాకాని గ్రామంలోని యాగంటి అపార్ట్‌మెంట్ పక్కన ఈ నెల 12వ తేదీన బజరంగ్ సంక్షేమ సంగమం కార్యక్రమంలో భాగంగా జరిగిన నేత్రజ్యోతి వైద్య శిబిరంలో పాల్గొన్న 693 మందికి డాక్టర్ల సలహా మేరకు కళ్లజోళ్లు అందించడం జరుగుతుందన్నారు. గురువారం మధ్యాహ్నం 3 గంటల నుంచి 6 గంటల వరకూ వీటిని పంపిణీ చేస్తామన్నారు.

రేపు గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల నిరసన

సీజీజీబీ ఉద్యోగ సంఘం నేత శ్రీనివాసరావు

కొరిటెపాడు(గుంటూరు): గ్రామీణ బ్యాంకుల దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ (సీజీజీబీ) ఉద్యోగులు శుక్రవారం సమ్మె, నిరసన తెలపనున్నారు. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు (ఆర్ఆర్‌బీ)ల ప్రవేటీకరణను వ్యతిరేకిస్తూ, దేశవ్యాప్తంగా అన్ని ఆర్ఆర్‌బీలను విలీనం చేయడం ద్వారా నేషనల్ రూరల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏర్పాటుకు మద్దతుగా, ఆల్ ఇండియా రీజినల్ రూరల్ ఎంప్లాయీస్ అసోసియేషన్(ఏఐఆర్ఆర్‌బీఈఏ) శుక్రవారం సమ్మెకు పిలుపునిచ్చింది. ఆర్ఆర్‌బీల అపెక్స్ యూనియన్ బాడీ, ఏఐఆర్ఆర్‌బీఈఏ, ఆర్ఆర్‌బీలలో సరైన మ్యాన్ పవర్ ప్లానింగ్, సర్వీస్ రూల్స్ సవరణ, పార్ట్ టైమ్ వర్కర్ల క్రమబద్ధీకరణ, పూర్తిస్థాయి వేతన నిర్మాణం, పింఛను సమానత్వాన్ని సక్రమంగా అమలు చేయడం, సర్వీసు రూల్స్ ప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని, కంప్యూటర్ ఇంక్రిమెంట్ డిమాండ్ చేసింది.

దీంతో చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ అన్ని కార్యాలయాలు, శాఖలు శుక్రవారం మూసివేయబడతాయి. డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుంటే మార్చి నెలలో మరో రెండు రోజులు నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని సీజీజీబీ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బోడా శ్రీనివాసరావు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ మజీద్‌లు బుధవారం ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

రెండు ఆర్టీసీ బస్సులు ఢీ



పర్చూరు(చినగంజాం): ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఢీ కొని ఇద్దరు మహిళలు గాయాలపాలైన ఘటన మండల పరిధిలో బుధవారం సాయంత్రం చోటుచేసుకుంది. వివరాలు.. మండలంలోని బోడవాడ సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు ఆర్టీసీ బస్సులు ఢీకొట్టుకున్నాయి. గుంటూరు వైపు వెళుతున్న ఆర్టీసీ బస్సును ఎదురుగా వచ్చిన ఎక్స్‌ప్రెస్ బస్సు బలంగా ఢీ కొట్టి రాసుకుంటూ వెళ్లడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటనలో గుంటూరుకు చెందిన ఎం. తిరుపతమ్మ, తిమిడితిపాడుకు చెందిన కంభంపాటి అక్కలమ్మ గాయపడ్డారు. గాయపడిన మహిళలను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్ర గాయాలైన తిరుపతమ్మను మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ నాగార్జున యూనివర్శిటీ ద్వారా B.A, B.Com, BBA,B.Lisc,M.A,M.Com,MSW,MA(Journalism),MA(HRM),M.Lisc. APలో Direct10th, Inter(All Groups). 7386406839, 7386706839

SERVICES

BUSINESS OFFER

■ ద్వారక ఎంటర్‌ప్రైజెస్: పేపర్‌ప్లేట్స్ & LED బిజినెస్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు ఒప్పందం ✆ 9310515624, 8800496710

■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ల్యాప్ ప్రాజెక్ట్‌ను అందిస్తుంది.వ్యక్తిగత,విద్య,టేకోవర్ అగ్రికల్చర్ ఏజెంట్‌కావలెను.DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు, ఐర్పులు, ✆ 9773917835.

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 945 945 3338

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% ఇన్స్యూర్) ✆ 91699 22299

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

WANTED

■ ప్రముఖ కంపెనీ గుంటూరు నందు పనిచేయుటకు ఆఫీస్ సిబ్బంది, టెలికాలర్స్, మార్కెటింగ్ సిబ్బంది మహిళలు కావలెను. మంచిజీతం + అలవెన్సులు కలవు. Ph: 6305122366, 9000369657

■ గుంటూరు,విజయవాడలోని ప్రముఖ హాస్పిటల్స్ లలో పనిచేయుటకు వార్డ్‌బాయ్స్, నర్సింగ్ ఎయిడ్ స్టాఫ్ కావలెను.అ:10thపాస్, ఇంటర్వ్యూ 22,23,24 తేదీలలో సంప్ర: 8121129652

■ మందాడి, మాచర్ల, నాగార్జున సాగర్ ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. రూమ్‌ఫ్రీ, జీతం: 12500/-. ✆ 7569673994

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ ఫామ్ లాండ్స్ కంపెనీలో వర్క్ చేయుటకు డోర్ టు డోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్ లీడర్స్, ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 12000+ ఇన్సెంటివ్స్. సంప్ర: 9010320501

■ గుంటూరులోని ప్రముఖ సెక్యూరిటి ఆఫీస్ నందు పనిచేయుటకు సెక్యూరిటీ ఫీల్డు ఆఫీసర్ కావలెను. 1 సం॥ అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత. జీతం:18000/- ✆ 6304407938

■ Drivers మరియు Male Nursing ప్రముఖ కంపెనీ నందు పనిచేయడానికి కావలెను. 93463 70090

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్‌టైమ్ / ఫుల్ టైమ్‌గా వర్క్ చేస్తూ 15 వేలు ఆపైన సంపాదించే అవకాశం. 9502615217

■ ప్రముఖ కంపెనీ పార్ట్ టైమ్ మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. డైలీ పేమెంట్స్ కలవు. మీ పేరు అడ్రస్ కాల్/వాట్సాప్ చేయగలరు. 98856 82589

■ తక్కెళ్ళపాడు, సిబార్, హఫీపేట పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటి గార్డ్స్ కావలెను. 12గం॥ డ్యూటీ, 2 సెలవులు, జీ: 12000/- సంప్ర: 6302252056, 7286909727

■ గుంటూరులో గల ప్రముఖ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో పనిచేయుటకు అకౌంటెంట్ (అ:ట్యాలీ+ ఒక సం॥ అనుభవం), ఆఫీస్‌బాయ్స్, సైట్ సూపర్‌వైజర్స్ (M/F) కావలెను. సంప్ర: 9963784919

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు వర్క్ చేయుటకు డోర్‌టుడోర్ మార్కెటింగ్ టీమ్స్, మార్కెటింగ్ టీమ్‌లీడర్స్, టెలీ రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర: 9390963940

■ గుంటూరు పట్టాభిపురం మసీదు దగ్గర గల హ్యాపీ డెంటల్ క్లినిక్ నందు పనిచేయుటకు లైఫ్ అసిస్టెంట్ & PRO's (మార్కెటింగ్) కావలెను. ఫోన్: 9704370625, 7989218919

■ Ltd కంపెనీల్లో డేటాఎంట్రీ, రిసెప్షనిస్ట్, టెలికాలర్స్, సూ॥వైజర్స్, అకౌంటెంట్స్, ఆఫీస్ ఇన్‌చార్జెస్, మనీకలెక్షన్, ఆఫీస్‌బాయ్స్, హెల్పర్స్ Q:10th-PG,జీ:10-25వేలు. ఫోన్: 7993976590

■ Tally నందు అనుభవం కలిగిన అకౌంటెంట్ (ఫుల్‌టైం / పార్ట్‌టైం) కావలెను గుంటూరు సిటీ లోకల్ వారు మాత్రమే. సెల్: 7842345687, 8712346578

■ 10th- ఇంటర్, డిగ్రీ, B.Tech చదివి ఖాళీగా ఉంటున్నవారికి ఆఫీసులు, షోరూమ్‌లు, షాపింగ్ మాల్స్, Ltd కంపెనీల్లో మా సంస్థ ద్వారా ప్లేస్‌మెంట్స్ కలవు. ఓన్లీ ఆఫీస్‌వర్క్ 9963255441

■ Wanted experience Tally Accountants & office boys for auditor office Guntur. 1 only residents of Guntur need apply contact: 9985268300, 8919254664

■ తెనాలిలోని ప్రముఖ ట్రాన్స్‌పోర్ట్స్ కం॥లో అకౌంట్స్, టాలీ అనుభవంగల అకౌంటెంట్(M/F) & M.S ఆఫీస్, Excel టైపింగ్ అనుభవం గల సిస్టమ్ ఆపరేటర్(Male) కావలెను. 9490157852, 7815829857

■ బాలాజీ గ్రూప్స్ (AP, న్యూ ఢిల్లీ No.1) శ్రీమంతుల ఇళ్ళలో వృద్ధులకు/పేషంట్ల సేవకు, ఇంటి / వంట పని, టేకేర్ కొరకు M/F వర్కర్స్ కావలెను. భో+వ.జీ: 16-18 వేలు, ఏజెంట్లకు 5వేలు కమీషన్ ✆ 6301050500, 9281452845

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర: 9573633520, 9059633520.

■ మంగళగిరి, ఆత్మకూరు సమీపంలో రెస్టారెంట్‌కు హౌస్ కీపింగ్ లేడీస్ కావలెను. జీతం 11,000, వయస్సు 45 ఏళ్ల లోపు ఉండాలి, 8 గం॥ డ్యూటీ ✆ 62812 00949

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ మెసేజ్‌లు పంపుతూ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. డైలీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 95027 12418, 90306 12483

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ: 18k ఫోన్: 9160900024 / 9640400073

■ ఇంటి దగ్గర ఉండి మా కంపెనీ కాల్స్ మాట్లాడడానికి ఫిమేల్ టెలికాలర్స్ అ. కా,ను జీ. 17k to 29k డిటేల్స్ వాట్సాప్ చేయండి. ఫోన్: 9885426966.

సాక్షి క్లాసిఫైడ్స్
గుంటూరు ప్యాక్
రూ. 475/- మాత్రమే (లైన్లు)
ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే
ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం
ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం
ఈ ఫోన్ నెంబర్లలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని విశ్వసించి ఎలాంటి పరిశీలించని పెద్ద నష్టాన్ని ఎదుర్కొంటే సాక్షి యాజమాన్యం బాధ్యత వహించదు. మా పాఠకులను కోరడమైనది, ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

పురపాలక సంఘ కార్యాలయం, పొన్నూరు

బహిరంగ వేలం ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.38/2020/ఏ1 తేది: 21-02-2024

పొన్నూరు పురపాలక సంఘమునకు చెందిన ఈ దిగువ తెలిపిన చేపల మార్కెట్ స్టాల్స్‌ను '3' సంవత్సరముల కాలమునకు లీజుకిచ్చుటకు గుంటూరు జిల్లా గజిట్ నెం.10, తేది: 20 01 2020 మేరకు ప్రచురించబడిన నోటిఫికేషన్ సంబంధిత నియమ నిబంధనల మేరకు పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో తేది: 29 02 2024 గురువారం ఉదయం గం.11.00లకు కమీషనరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును.

క్ర.సం	కాంప్లెక్స్ పేరు మరియు స్టాల్ మరియు షాపు నెంబర్లు	వేలమునకు ముందు చెల్లించవలసిన ధరావత్తు	తహశీల్దార్/మున్సిపల్ కమీషనర్ వారిచే జారీ చేయబడిన ఆస్తి విలువ ధృవీకరణ పత్రం
1.	చేపల మార్కెట్ స్టాల్ నెం.1(ఎస్.టి)	రూ.20,000/-	రూ.50,000/-

మిగిలిన వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించవలెను.

గమనిక: వేలం పాటలో పాల్గొను వారు తహశీల్దారు వారి కార్యాలయము చే జారీ చేయబడిన కుల ధృవీకరణ పత్రముతో తగు సాల్వెన్సీ మరియు ఇ.సి., ఒరిజినల్స్ మరియు ఆధార్ కార్డు, పాన్ కార్డు ఫొటోస్టాట్ కాపీలు దాఖలు పరచి నిర్దేశించిన ధరావత్తు పాటరోజు ఉదయం గం.11.00 లలో పు ధరావత్తు(డిపాజిట్టు) నగదు రూపములో పురపాలక సంఘ కార్యాలయ ఖజానా నందు చెల్లించి పాటలో పాల్గొనవలెను.

సం/-కమీషనరు, పొన్నూరు పురపాలక సంఘం

కెనరా బ్యాంక్ Canara Bank

ఎఆర్ఎమ్ (బ్రాంచ్ (13591)
#30-15-141, 2వ అంతస్తు, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20. ☎ 0891-2724155

ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు డిమాండ్ నోటీసు

ఋణగ్రహీత: 1. మెస్సర్స్ లాంతస్ ఫార్మా, ప్రొప్రయిటర్: గుండబోయిన శ్రీనివాసరావు, డి నెం.275, శివాలయం గుడి ప్రక్కన, గుండవరం గ్రామం, చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా [illegible]

సదుపాయం	లోన్ మొత్తం	తేది: 31.12.2023 నాటికి బకాయి	వడ్డీ రేటు
FUND BASED	రూ. 19,50,000/-	రూ. 81,49,473.28	16.25%

[illegible]

తేది: 03.02.2024, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్